facbook.varadhinews.com

# విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1

సంచిక:37

గురువారం,
10.10.2024



2 లో

## నేడే సద్దుల బతుకమ్మ..!

- బతుకమ్మకు వీడ్కోలు పలకనున్న మహిళలు..
- నిమజ్జన ఘాట్ లు, చెరువుల వద్ద ఏర్పాట్లు పూర్తి..
- అర్ధరాత్రి వరకు కొనసాగనున్న సంబురాలు..

# బీఆర్ఎస్ పని అవుట్

- మరోసారి వాళ్లకు అధికారం కలే
- మా సర్కారును కూల్చేందుకు కుట్రలు
- ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం
- తేడా వస్తే ప్రజలే తిప్పికొడతారు
- కొరివి దెయ్యాన్ని రెండు సార్లు సీఎం చేశారు
- నిరుద్యోగ సమస్యను ఆ కొరివి దెయ్యం పట్టించుకోలేదు
- బిల్లా, రంగాలను ఊరిమీదకు వదిలారు
- వాళ్లు మా కాళ్లలో కట్టెలు పెడుతున్నరు
- 90 రోజుల్లో 30వేల ఉద్యోగాలిచ్చాం
- టీచర్ల నియామకాలను అడ్డుకోవాలనుకున్నారు
- ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు ఇస్తున్నాం
- మూడు రోజుల ముందే పండుగొచ్చింది
- రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచి మీరే
- ప్రైవేటు స్కూళ్లలో మీకంటే అనుభవజ్ఞులు ఉన్నారా..?
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- డీఎస్సీ విజేతలకు నియామకపత్రాలు పంపిణీ



### కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా సర్కారు స్కూళ్లు

కేసీఆర్ కూతురు కవిత లోక్ సభ ఎన్నికల్లో ఓడిపోతే... ఆమెకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చుకున్నారని రేవంత్ దుయ్యబట్టారు. కేసీఆర్ బంధువు బోయినపల్లి వినోద్ ఓడిపోతే... ఆయనను ప్లానింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ చేసుకున్నారని చెప్పారు. మరి, తెలంగాణ కోసం త్యాగం చేసిన నిరుద్యోగ బిడ్డలకు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదని మండిపడ్డారు. మీ ఇంట్లో సంతోషం ఉండాలి కానీ... పేద ప్రజల ఇళ్లలో సంతోషం వద్దా? అని కేసీఆర్ ను ఉద్దేశించి ప్రశ్నించారు. తాను ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా... పేదలు, నిరుద్యోగుల కోసం పని చేస్తున్నానని రేవంత్ చెప్పారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇస్తే బాగుంటుందని... కానీ, ఆయన అది చేయడం లేదని దుయ్యబట్టారు. బిల్లా, రంగాలను (కేటీఆర్, హరీశ్) ఊరి మీదకు వదిలి తమ కాళ్లలో కట్టెలు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించాలంటే తల్లిదండ్రులు నామోషీగా ఫీల్ అవుతున్నారని... ఆ పరిస్థితి మారాలని అన్నారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 25 జిల్లాల్లో ఈనెల 11న యంగ్ ఇండియా రెసిడెన్సియల్ స్కూళ్లకు శంకుస్థాపన చేస్తున్నామని తెలిపారు.

**వారధి, స్టేట్ బ్యూరో:**
బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సీఎం రేవంత్ రెడ్డి కొరివి దెయ్యంగా అభివర్ణించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆ కొరివి దెయ్యాన్ని రెండు సార్లు సీఎం చేశారని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను ఆ కొరివి దెయ్యం పట్టించుకోలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పనైపోయిందని,, ఆ పార్టీకి మరోసారి అధికారం కలేనని విమర్శలు గుప్పించారు. బిల్లా రంగాలకు ఊరిమీదకు వదిలారని.. వాళ్లు నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా మా కాళ్లలో కట్టెలు పెడుతున్నారన్నారు. ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలను సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవితల ఉద్యోగాలు ఊడితేనే మీ అందరికీ ఉద్యోగాలు వస్తాయని తాను ఆనాడే చెప్పానని రేవంత్ అన్నారు. చెప్పినట్టుగానే తమ ప్రభుత్వంలో ఉద్యోగాల భర్తీ చేస్తున్నామని తెలిపారు. డీఎస్సీ విజేతలను చూస్తే దసరా ముందే వచ్చినట్లు అనిపిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ కోసం నిరుద్యోగులు ఆత్మబలి దానాలు చేసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించారని తెలిపారు. గత ప్రభుత్వం తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని ధ్వజమెత్తారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక ప్రక్రియ పూర్తయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ పత్రాలు ఇచ్చామని చెప్పారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన 65 రోజుల్లోనే నియామక ప్రక్రియను పూర్తి చేశామని అన్నారు. ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న 34 వేల ఉద్యోగుల బదిలీలు చేశామని చెప్పారు. ఉద్యోగాలు పొందిన మీ అందరి ఆనందం చూసి కొందరు కళ్లలో నిప్పులు పోసుకుంటారని అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు, నిర్మాతలు అని కొనియాడారు. పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చే బాధ్యత టీచర్లదేనంటూ బాధ్యత అప్పగించారు.



## పారిశ్రామిక దిగ్గజం.. రతన్ టాటా కన్నుమూత

- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస
- ఉప్పు నుంచి ఉక్కు వరకూ అన్నింటా హవా
- నమ్మకమే లక్ష్యంగా అంచెలంచెలుగా ఎదుగుదల
- మానవత్వం, దాతృత్వానికి మరో పేరు
- పారిశ్రామిక రంగంలో తనకంటూ ప్రత్యేక ముద్ర
- లాభాల కంటే చిత్తశుద్ధికే అధిక ప్రాధాన్యం
- ప్రచార ఆర్భాటాలకు దూరంగా సాధారణ జీవనశైలి
- లాభాల్లో 60 నుంచి 65 శాతం సేవా కార్యక్రమాలకే
- ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు ఆయన సొంతం
- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, ప్రముఖుల సంతాపం
- నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

ప్రముఖ వ్యాపారవేత్త, టాటా గ్రూప్ ఛైర్మన్ రతన్ టాటా (86) కన్నుమూశారు. వయోభారంతో గత కొన్ని రోజులుగా ముంబైలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రతన్ టాటా.. బుధవారం (అక్టోబర్ 09న) రోజు రాత్రి తుదిశ్వాస విడిచారు. సోమవారం (అక్టోబర్ 07న) రోజున వయోభారానికి సంబంధించిన పలు అనారోగ్య సమస్యల కారణంగా.. ఆస్పత్రిలో చేరిన రతన్ టాటా ఆరోగ్యం క్షీణిస్తూ వస్తుండటంతో.. ఆయనను ఇంటెన్సివ్ కేర్‌లో ఉంచి చికిత్స అందించారు. అయితే.. రతన్ టాటా పరిస్థితి పూర్తిగా విషమించటంతో చికిత్స పొందుతూనే ప్రాణాలు వదిలారు.

2 లో

## కేసీఆర్ చలవ వల్లే రేవంత్‌కు సీఎం ఉద్యోగం

- వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయిందట
- సీఎం రేవంత్ తీరు అలానే ఉంది
- కేసీఆర్‌ను తిట్టడానికే సభలు పెడుతున్నారా
- 2014లో మీకు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అమ్మేసేవారే
- సీఎం రేవంత్‌పై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్



**వారధి, స్టేట్ బ్యూరో:**
గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలు, పాలనతో తెలంగాణ సురక్షితంగా ఉన్నందునే నువ్వు ముఖ్యమంత్రివి కాగలిగావని రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యానించారు. నీలాంటి వాడి చేతికి పొరపాటున 2014లో అధికారం ఇస్తే తెలంగాణ వాడిని అమ్మేసే వాడివని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. హరీష్‌రావు బుధవారం ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి తీరు వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి తీర్థ యాత్రలకు పోయినట్టు ఉందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన 30వేల ఉద్యోగ నియామక పత్రాలు కూడా కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్ల వల్లే అని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. నోటిఫికేషన్ ఇచ్చింది బీఆర్ఎస్, ఫైనాన్స్ క్లియరెన్స్ ఇచ్చింది బీఆర్ఎస్, పరీక్షలు నిర్వహించింది కూడా బీఆర్ఎస్ అని అన్నారు. సమాజాన్ని తీర్చి దిద్దాల్సిన టీచర్ల మెదళ్లలో అసభ్యకరమైన భాషను ఎక్కించే ప్రయత్నం చేస్తున్న సంస్కార హీనుడివని రేవంత్‌పై మండిపడ్డారు.
ప్రభుత్వ సొమ్మును తెలంగాణ నిర్మాత కెసిఆర్ ను తిట్టడానికి వినియోగిస్తున్నావని అన్నారు. కెసిఆర్‌ను కొరివి దయ్యం అని తెలంగాణ ద్రోహులు తప్ప ఎవ్వరూ అనరని చెబుతూ తెలంగాణ ఉద్యమంలో రేవంత్ లాంటి ఎన్నో కొరివిదయ్యాలను తుదముట్టించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను నిజం చేసిన ఉద్యమ సూరీడు కెసిఆర్ అని హరీశ్‌రావు

2 లో



## నా భార్య లంచగొండి..

- నోట్ల కట్టలు లేకుండా ఇంటికి రాదు
- భార్యను ఏసీబీకి పట్టించిన భర్త
- భర్తపై ప్రశంసలు కురిపిస్తున్న నెటిజన్లు

**వారధి న్యూస్, హైదరాబాద్:**
లంచాలకు మరిగిన ప్రభుత్వ అధికారులను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంటారు. కానీ ఓ భర్తనే ఏసీబీ అధికారిగా మారి.. రోజుకు లక్షల రూపాయలు లంచం తీసుకొని ఇంటికి వస్తున్న భార్యను అధికారులకు పట్టించాడు. లంచాలకు మరిగిన భార్యను ఏసీబీ అధికారులకు పట్టించిన భర్తపై బాధితులు, నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. కట్టుకున్న భర్తే.. భార్య అవినీతిని బట్టబయలు చేసిన ఈ ఘటన హైదరాబాద్‌లోని మణికొండలో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా మణికొండ మున్సిపల్ డీఈఈ దివ్యజ్యోతి లంచం

2 లో



2 లో

## ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్

- 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలి
- కమిషన్ నివేదిక వచ్చాకే జాబ్ నోటిఫికేషన్లు
- 2011 జనాభా లెక్కలే ప్రాతిపదిక
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



## ఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా రైతుల పాదయాత్ర

- ఆందోళనకారులను అడ్డుకున్న పోలీసులు
- పాదయాత్ర లో ఉద్రిక్తత

2 లో

## మూసీ ప్రక్షాళన పేరిట లక్ష కోట్ల దోపిడీకి ప్లాన్

- కమీషన్లు రావనే హామీలు అమలుచేయడం లేదు
- హర్యానాలో కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పారు
- అక్కడి ఫలితాలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలి
- కేసీఆర్ లేని లోటును ప్రజలు గుర్తుచేస్తున్నారు
- ఆయన ఉంటే రైతుబంధు, బతుకమ్మ చీరలు వచ్చేవి
- మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



వారధి, స్టేట్ బ్యూరో:
మూసీ ప్రక్షాళన పేరిట లక్ష కోట్ల రూపాయలను కాజేయాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. తన చెల్లెలు కవితను కక్షగట్టి తీహార్ జైల్లో పెట్టారని, అయినప్పటికీ తాము భయపడకుండా పోరాటం చేస్తూనే ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత మహ్మద్ అల్లావుద్దీన్, పలువురు తెలంగాణ నేతలు

2 లో



2 లో

## మూసీ నిర్వాసితులను ఆదుకుంటాం

- పునరావాసం కల్పించాకే ఖాళీ చేయిస్తాం
- తెలంగాణ వచ్చిందే నీళ్లు, నిధులు, నియామకాల కోసం
- రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలకు బతుకమ్మ శుభాకాంక్షలు:మంత్రి పొన్నం ప్రభాకర్